# ధాన్యం కొనుగోళ్లకు ఎదురుచూపులు

- రామన్నపేట మండలం కక్కిరేణిలో ముందస్తుగా మొదలైన వరికోతలు
- నేటికీ ప్రారంభం కాని కొనుగోలు కేంద్రం
- ఇటీవల కురిసిన వర్షానికి తడిసిన ధాన్యం రాశులు
- ఆందోళన చెందుతున్న రైతులు



తడిసిన ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులు

**రామన్నపేట :** ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్మేందుకు రైతులకు తిప్పలు తప్పడం లేదు. వరి కోతలు ప్రారంభమై పదిహేను రోజులు దాటిన కొనుగోలు కేంద్రాలు మాత్రం ఇంకా ప్రారంభం కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని కక్కిరేణి గ్రామ రైతుల పరిస్థితి మరీ దారుణం. గ్రామంలో ఎక్కువ మంది రైతులు సమీపంలోని ఆసిఫ్‌నహర్ కాల్వ మీద ఆధారపడి వరి సాగు చేస్తుంటారు. కాల్వకు టెయిల్ ఎండ్ గ్రామం కావడంతో సీజన్ చివరిలో సాగునీటికి ఇబ్బంది అవుతుందని రైతులు ముందస్తుగానే సాగు చేస్తుంటారు. మిగిలిన ప్రాంతాలతో పోలిస్తే సుమారు 20, 25 రోజులు ముందుగానే కోతలు మొదలవుతాయి. అయితే, అధికారులు మాత్రం మిగిలిన ప్రాంతాల మాదిరిగానే ధాన్యం కొనుగోళ్ల ప్రారంభిస్తుండడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు.

### వర్షానికి తడిసిన ధాన్యం

కక్కిరేణితో పాటు ఆవాస గ్రామం రంగమ్మగూడెంలో ముందస్తుగా వరి కోతలు మొదలయ్యాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి రైతులు పెద్ద సంఖ్యలో ధాన్యం తరలించారు. దాదాపు 240కి పైగా ధాన్యపు రాశులు ఉన్నాయి. కాగా, కొనుగోళ్లను ప్రారంభించకపోవడంతో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చాలామంది రైతుల ధాన్యం కొట్టుకుపోయింది. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టడానికి రైతులు రెండు రోజులుగా అవస్థలు పడుతున్నారు. అయితే, అప్పుడప్పుడు మబ్బులు పట్టడం రైతులకు ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వం వెంటనే కొనుగోళ్లను ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన ధాన్యాన్ని ఎగుమతి చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

### అడిగిన ధరకే అమ్ముతున్న రైతులు

కొనుగోలు కేంద్రంలో ఎక్కువ సంఖ్యలో ధాన్యపు రాశులు ఉండడం, అధికారులు కొనుగోళ్ల మొదలు పెట్టకపోవడంతో కొందరు రైతులు నేరుగా మిల్లులకు, ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముతున్నారు. తేమ, తాలుతో సంబంధం లేకుండా వారు అడిగిన ధరకే ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వస్తోంది. క్వింటాకు రూ.1,800 నుంచి రూ.1,860 వరకు మాత్రమే చెల్లిస్తున్నారు. దీంతో రైతులు క్వింటాకు రూ.200 నుంచి రూ.300 వరకు నష్టపోతున్నారు.

### ధాన్యం కొట్టుకుపోయింది

మూడెకరాల్లో వరి సాగు చేశాను. వారం రోజుల క్రితం వరి కోసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో పోశాను. ఆదివారం రాత్రి కురిసిన వానకు సుమారు 40 క్వింటాళ్ల ధాన్యం కొట్టుకుపోయింది. దీంతో తీవ్ర నష్టం వాటిల్లింది.



– బొక్కంటి లింగస్వామి, రైతు, కక్కిరేణి

### ఒకట్రెండు రోజుల్లో కొనుగోళ్లు

ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయి. గోనె సంచులు, కాంటాలు, తేమ చూసే యంత్రాలు వచ్చాయి. ఒకట్రెండు రోజుల్లో కొనుగోళ్లు ప్రారంభిస్తాం. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం.

– జానిమియా, ఏపీఎం, రామన్నపేట

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**అడ్డగూడూరు :** పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుంది ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మడంల కేంద్రంలో ని రైతువేదికలో బుధవారం పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఆ కార్యక్రమంలో సీడీపీఓ జోసన్న, సూపర్‌వైజర్ మధురమ్మ, ఎంపీడీఓ శంకరయ్య, ఎంఈఓ సబిత, ఏపీఎం కళావతి, మార్కెట్ చైర్‌పర్సన్ నూనెముంతల విమల, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని సీడీపీఓ శైలజ అన్నారు. బుధవారం మండలంలోని మెహర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. సామూహిక సీమాంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించి వారిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ యామిని, సూపర్‌వైజర్ పద్మ, కార్యదర్శి మామిడాల యాదగిరి, ఉపాధ్యాయుడు రాజిరెడ్డి, సీపీఎం శ్రీనిధి, స్థానిక అంగన్‌వాడీ టీచర్ చంద్రకళ, ఆశావర్కర్ కవిత, వీఓ అండాలు, ఆయా సబిత, సంఘ బంధం అధ్యక్షురాలు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



అడ్డగూడూరు : చిన్నారికి అన్నప్రాసన చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేలు

### పౌష్టికాహారం తీసుకోవాలి

**రాజాపేట :** ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీఓ రేకల స్వరాజ్యం అన్నారు. మండలంలోని రఘునాథపురం గ్రామంలో బుధవారం పోషకాహారంపై గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలకు అవగాహన కల్పించారు. రక్తహీనత, ముర్రుపాల ఉపయోగాలను వివరించారు. సామూహిక సీమంతాలు, అన్నప్రాసన నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రమణకుమారి, జంగమ్మ జ్యోతి, నజుమున్నిసా, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకటనరసమ్మ, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు బూర్గు స్వప్న, రజిత, జీవనజ్యోతి, సుజాత, మహాలక్ష్మి, వసంత, పుష్ప, మంజుల, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక దీక్షను జయప్రదం చేయాలి

**భువనగిరిటౌన్ :**రీజనల్ రింగ్ రోడ్డు భూ బాధితులతో కలిసి ఈ నెల 17న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న సామూహిక నిరసన దీక్ష, వంటావార్పు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు. బుధవారం సామూహిక నిరసన దీక్ష, వంటావార్పు కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రీజినల్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ మార్చాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా భూ బాధితులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భూ నిర్వాసిత బాధ్యులు అవిశెట్టి పాండు స్వామి ముద్దమల్లయ్య గొల్ల బోయిన సత్యనారాయణ ముద్దం కొమురయ్య శెట్టి మల్లేష్ సుగుణమ్మ పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి

**భువనగిరి :** పట్టణ కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి మహమూద్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చందామహేందర్ గుప్తా, నాయకులు మంగునర్సింగ్ రావు, సుర్వి శ్రీనివాస్, భాస్కర్, నర్సింహ చారి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**ఆలేరు:** పట్టణ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు నందగంగేష్, ఎలుగల వెంకటేష్, జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, మాజీ పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్, బైరి మహేందర్, పత్తిరాములు,సముద్రాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

### అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయం

**మోత్కూరు :** భారత మాజీ రాష్ట్రపతి, భారత రత్న అవార్డు గ్రహీత ఏపీజే అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయమని మోత్కూరు డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షుడు ఎం.బ్రహ్మచారి అన్నారు. బుధవారం మోత్కూరు శాఖ గ్రంథాలయంలో అబ్దుల్ కలాం జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు డెవలప్‌మెంట్ కార్యదర్శి కలిమెల నర్సయ్య, సంఘం నాయకులు చేతరాశి వెంకన్న, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పట్వారి అంజయ్య, క్రాంతికుమార్‌రెడ్డి, మర్రి ఆనందం, బుంగ నరేందర్, గ్రంథాలయ సహాయకులు చిలకమర్రి బాబుచారి తదితరులు పాల్గొన్నారు. మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాధికారి తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి పాల్గొని అబ్దుల్ కలాం చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరవిందరాయుడు, అంజయ్య, రాంప్రసాద్, శ్రీనివాస్, వెంకటయ్య, రామకృష్ణ, లలితకుమారి, మంజుల, కవిత, రవి, స్వప్న, రవికుమార్, జయశ్రీ, లింగయ్య, శంకర్, శశికుమార్, విమలమ్మ, ఉప్పలయ్య పాల్గొన్నారు.



భువనగిరి : అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**రామన్నపేట :** మండలంలోని మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్‌కలాం జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయుడు డి.స్వామి, మాజీ ఎంపీటీసీ గాదె పారిజాత ఉపాధ్యాయులు తిరుమల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మనోహర్, మంజుల, త్రివేణిప్రసాద్, మంజుల, హరికిషన్, అమరయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్‌లో దివంగత మాజీ రాష్ట్రపతి ఏపీజే.అబ్దుల్ కలాం జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పాఠశాల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజు ల పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి

**భువనగిరిటౌన్ :** బీసీ రిజర్వేషన్ల సాధనకోసం ఈ నెల 18న నిర్వహించనున్న బంద్‌ను విజయంతం చేయాలని బీసీ సంఘాల సమన్వయ సంఘం నాయకులు కోరారు. బుధవారం పట్టణకేంద్రంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో నిర్వహించిన బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు మాట్లాడుతూ బంద్‌కు ప్రజలు సహకరించాలన్నారు. బీసీ నాయకులు మెరుగు మధు, మాటూరి అశోక్ ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శులు పెంట నరసింహ, అతికం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, సుర్వి శ్రీనివాస్ గౌడ్, దేవరకొండ నరసింహాచారి, పిట్టల బాలరాజు, బీరు మల్లయ్య, ఆంజనేయులు, ఏశాల అశోక్, చిక్కా ప్రభాకర్, దరిపల్లి ప్రవీణ్, వెంకటేశ్వర్లు, కీర్తి సత్యనారాయణ, కుమార్ విక్రమ్ పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : అభివాదం చేస్తున్న బీసీ సంఘాల నాయకులు

### తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

**భువనగిరి :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల అశోక్ అన్నారు. బీసీల రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కళ్యాణ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ పెంట నర్సింహ, కల్లూరి భిక్షపతి, లక్ష్మయ్య,ఉడుత రాఘవులు, బాలస్వామి, సత్తయ్య, అంజయ్య, యాదగిరి, అంజనేయులు, మల్లారెడ్డి పాల్గొన్నారు.

### బీసీ రిజర్వేషన్లు కల్పించాలి

**యాదగిరిగుట్ట:** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు కళ్లెం కృష్ణ డిమాండ్ చేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బీసీ హక్కుల సాధన సమితి, సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ నెల 18న బీసీ రిజర్వేషన్ల అమలు కోసం నిర్వహించనున్న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పేరబోయిన మహేందర్, మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, పట్టణ అధ్యక్షులు బ బ్బూరి శ్రీధర్, పేరబోయిన పెంటయ్య, పేరబోయిన బంగారు, మాటూరి మల్లయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

**మోత్కూరు :** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ సీపీఐ, బీసీ హక్కుల సాధన సమితి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పోతాయిగడ్డ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు పెండెం వెంకటేశ్వర్లు, చాపల అంజయ్య, తాడూరి లక్ష్మినర్సయ్య, నిలిగొండ అశోక్, ఎడ్ల రామచంద్రు పాల్గొన్నారు.

### బీసీ రిజర్వేషన్లపై మొండి వైఖరి వీడాలి

**రామన్నపేట :** బీసీ రిజర్వేషన్లపై కేంద్రం ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి 42 శాతం రిజర్వేషన్లు అమలు పరచాలని కోరుతూ సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ , వీరమల్ల ముత్తయ్య, గంగాపురం వెంకటయ్య, ఊట్కూరి భగవంతం, రచ్చ యాదగిరి, శివరాత్రి సమ్మయ్య, రచ్చ దయాకర్, కృష్ణ, రవిందర్, నల్ల ఉపేందర్ పాల్గొన్నారు.

**మోటకొండూర్:** బీసీ రిజర్వేషన్లపై హైకోర్ట్ ఇచ్చిన స్టేను వెనక్కి తీసుకోవాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ విగ్రహానికి వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేటి బాలరాజు, పల్లె వెంకన్న, పల్లె శ్రీను, జివిలికపల్లి పాండు, ఎండి గుంశీ, తండ రాములు తదితరులు ఉన్నారు.

**వలిగొండ :** బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టే రద్దు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి సాలిగంజి వీరస్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టారు. బంద్‌కు సీపీఐ మద్దతు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సాయిని యాదగిరి, శీలం స్వామి, అంజయ్యా, మహేష్, సల్వాద్రి రవీందర్, మారాజు నరసింహచారి, బోడిగా సుదర్శన్, మరిగ యాదయ్య, కట్ల యాదగిరి, లక్ష్మీనారాయణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర : ఎమ్మెల్యే

**అడ్డగూడూరు :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యన్ని దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి , మోత్కూర్ మార్కెట్ చైర్‌పర్సన్ నూనెముంతల విమలావెంకటేశ్వర్లు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, డైరెక్టర్ పోగుల నర్సిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చిత్తలూరి సోమన్న, నిమ్మనగోటి జోజి, పాంశం సత్యనారాయణ, సోమనారాయణ, సీఈఓ వెంకటేశ్వర్లు, ఏఈఓ అక్షర తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేలు

## సంక్షిప్త సమాచారం

### కొనుగోళ్లు ప్రారంభించాలి

**చౌటుప్పల్ :** ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని సీపీఎం నాయకులు కోరారు. మండల పరిధిలోని మందోళ్లగూడెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో పరిశీలించారు. కార్యక్రమంలో బూరుగు కృష్ణారెడ్డి, బోరెం నర్సిరెడ్డి, కొండె శ్రీశైలం, సప్పిడి రాఘవ రెడ్డి, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, లింగస్వామి, రామచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

### బీటీ రోడ్డు వేయాలని నిరసన

**మోత్కూరు :** మోత్కూరు మండలంలోని పాటిమట్ల నుంచి బుజిలాపురం వరకు బీటీ రోడ్డు నిర్మించాలని డిమాండ్‌చేస్తూ బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు గుండు వెంకటనర్సు, అనిల్‌కుమార్, సీనియర్ నాయకులు వనం శాంతికుమార్, గడ్డం వెంకటేష్, కురుమేటి యాదయ్య, రాచకొండ కనకయ్య, బండి రవి, అన్నవరం నారాయణ, చల్లగోల లక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని వినతి

**భువనగిరిటౌన్ :** భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీకి సర్పంచ్ రిజర్వేషన్ ఎస్సీ గా ప్రకటించాలని కోరుతూ బుధవారం ఆ గ్రామానికి చెందిన పలువురు ఎస్సీలు బుధవారం కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, మాజీ సర్పంచ్ చుక్క స్వామి, శ్రవణ్,ఎడ్ల అనిల్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలి

**ఆత్మకూరు(ఎం):** మండలంలోని కూరెల్ల – రాఘవాపురం గ్రామాల మధ్య హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కూరెల్ల – రాఘవాపురం కల్వర్టును పరిశీలించారు. రోడ్డు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఆయన వెంట నాయకులు బాషబోయిన రాములు, బండ బీరయ్య, గడ్డం నాగేష్, స్వామి, శివయ్య, పాండు పాల్గొన్నారు.

### నూతన కమిటీ ఎన్నిక

**యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా ఆర్.అశోక్, రాగి సహదేవ్, కైరంకొండ నవీన్ కుమార్, రాగి చంద్రశేఖర్, అధ్యక్షుడిగా బూడిద శ్రీహరి , గౌరవ అధ్యక్షుడిగా కళ్లెం సంపత్ , ముఖ్య సమన్వయ కర్తగా తండ జహంగీర్‌గౌడ్ , ప్రధాన కార్యదర్శిగా ఇండ్ల మచ్చేందర్, సెక్రటరీ జనరల్‌గా ఏలూరి విక్రమ్ , వర్కింగ్ ప్రెసిడెంట్లుగా సీహెచ్ శేఖర్, ఆకుల గిరిబాబు , ఉపాధ్యక్షులుగా పుట్ట హనుమంత్, సోలాపూర్ వెంకటేష్, కోశాధికారులుగా ఆరుట్ల కిషోర్‌కుమార్, డంగు నరేందర్, ప్రచార కార్యదర్శిగా మొగిలిపాక కనకరాజు, సంయుక్త కార్యదర్శులుగా కొల్ల సందీప్‌రెడ్డి, బి.అమర్‌నాథ్, కార్యవర్గ సభ్యులుగా సుక్కల సంజీవ, శిఖ సాయి కిషోర్, కర్రె గణేష్, మీస వెంకటేష్, ఓరుగంటి శివకుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**యాదగిరిగుట్ట:** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని 8వ వార్డులో బందారపు లలితా వెంకటేష్‌కు చెందిన ఇందిరమ్మ ఇంటిని బుధవారం ఆయన ప్రారంభించారు. అర్హులైన పేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గణేష్, ఎంపీడీవో నవీన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ లింగస్వామి, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

### పశు సంపదను కాపాడుకోవాలి

**యాదగిరిగుట్ట రూరల్:** పశు సంపదను కాపాడుకోవాల్సి బాధ్యత ప్రతిఒక్కరిదని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని చొల్లేరు గ్రామంలో బుధవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలతో పాటు పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి జానయ్య, మాజీ ఎంపీటీసీ కొక్కలకొండ అరుణ, తోటకూరి బీరయ్య, చిన్నం శ్రీనివాస్, గడ్డమీది శ్రీనివాస్, డాక్టర్లు శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**భువనగిరి :** లీగల్ సర్వీసెస్ క్లీనిక్ ద్వారా అందించే న్యాయ సేవలను వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి మాధవిలత అన్నారు. బుధవారం భువనగిరి ఆర్డీఓ కార్యాలయంలో న్యాయ సహాయ సలహా శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. న్యాయ సహాయ సలహా క్లీనిక్‌ల ద్వారా వృద్ధులకు న్యాయపరమైన సహాయం, సలహాలు, న్యాయవాదుల అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

**భూదాన్‌పోచంపల్లి :** కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని పిలాయిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు అందెల మహేశ్‌యాదవ్, బీఆర్ఎస్ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు గ్యార మహేశ్ బుధవారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు గొడిసె నాగభూషణం, దానయ్య, పన్నీరు అంజయ్య, ఆకుల అంజయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.

### ఎల్‌ఓసీ అందజేత

పోచంపల్లి మండలంలోని వంకమామిడి గ్రామానికి చెందిన జింక బాలమ్మకు మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌ఓసీని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి బుధవారం బాధితురాలి కుమారుడు జింక జంగయ్యకు అందజేశారు.



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

## పాత భవనాల పరిశీలన



పశు వైద్యశాల భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

సాక్షి ఎఫెక్ట్..

**బొమ్మలరామారం :** మండల కేంద్రంలో పడా వు పడిన పలు ప్రభుత్వ భవనాలపై బుధవారం సాక్షి దినపత్రికలో ' పడావుగా ప్రభుత్వ భవనాలు' శీర్షికతో ప్రచురితమైన కథనానికి కలెక్టర్ హనుమంతరావు స్పందించారు. బుధవారం పలువురు అధికారులతో కలిసి ఆయన పాత భవనాలను పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నా రు. బీసీ హస్టల్ భవన ప్రాంగణాన్ని సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలని తహసీల్దారు శ్రీనివాసరావును ఆదేశించారు. ప్రభుత్వ జూ నియర్ కళాశాల భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ రాజా త్రి విక్రమ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్, ఎంఆర్ఐ వెంకట్ రెడ్డి, వెలుగు ఏపీఎం యాదగిరి ఉన్నారు.

## 'బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేది బీజేపీనే'

**రామన్నపేట :** బీసీ రిజర్వేషన్లను అమలు చేయకుండా అడ్డుకునేది బీజేపీనేనని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ మండలకమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మాణంతో అమోదించి పంపిన బిల్లును ఉద్దేశ పూర్వకంగానే ఆమోదించడం లేదని ఆరోపించారు. గవర్నర్‌లు కేంద్రానికి ఏజెంట్లుగా వ్యవహరించడం సరికాదన్నారు. 42శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగేలా అన్నిపక్షాలు , వ్యవస్థలు చొరవ చూపాలని కోరారు.

ఈ సమావేశంలో నాయకులు మేక అశోక్‌రెడ్డి బొడ్డుపల్లి వెంకటేశం, జెల్లెల పెంటయ్య, బల్గూరి అంజయ్య, నర్సింహాచారి, ఆనంద్, విజయభాస్కర్, బాలరాజు, ఉపేందర్, సోములు, నరేందర్, శ్రీనివాస్, సైదులు, రశీద్, గణేష్,రాము, శ్రవన్‌కుమార్, శివ, లెనిన్, వెంకటేశ్వర్లు ప్రసాద్, మల్లేశం, వెంకటేష్ పాల్గొన్నారు.

### బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

**ఆలేరురూరల్ :** బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, ఎం.ఎ ఇక్బాల్, సత్యరాజయ్య, జూకంటి పాల్, తుల సయ్య, పిక్క గణేష్, రాజు, యాదగిరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**భువనగిరి :** విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని డీఈఓ సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని అనాజీపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా స్థాయి సౌత్ ఇండియా సైన్స్ డ్రామా కాంపిటేషన్–2025 కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. సెల్ వాడకాన్ని తగ్గించి చదువు పై దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులందురు సోషల్‌మీడియాకు దూరంగా ఆ సమాయాన్ని చదువులకు, ఆటలకు , సామాజిక కార్యక్రమాలకు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో జి ల్లా సైన్స్ అధికారి రాజశేఖర్, న్యాయ నిర్ణేతులుగా వ్యవహరించిన ప్రధానోపాధ్యాయులు రంగరాజన్, సదానందబ్రహ్మచారి పాల్గొన్నారు.

### రోడ్డు విస్తరణకు సహకరించాలి

**యాదగిరిగుట్ట:** మున్సిపాలిటీలోని పాతగుట్ట రోడ్డు విస్తరణకు సహకరించాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రోడ్డు విస్తరణ బాధితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో ఇంటి స్థలాలు కోల్పోతున్న వారికి ఇందిరమ్మ ఇల్లు పథకంలో అవకాశం కల్పిస్తామన్నారు. బాధితుల నుంచి వచ్చిన అభిప్రాయాలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లింగస్వామి, టీపీఎస్ నరేష్ పాల్గొన్నారు.

### గురుకుల పాఠశాల తనిఖీ

**ఆలేరు:** ఆలేరు పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు బుధవారం తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో సీసీ రోడ్డు కావాలని ప్రిన్సిపాల్ వెంకటమ్మ కోరారు

### బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు చెల్లించాలి

**భువనగిరిటౌన్ :** బెస్ట్ అవైలబుల్ స్కీం పాఠశాలలకు చెల్లించాల్సిన బకాలయిలు వెంటనే విడుదల చేయాలనిఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత డిమాండ్ చేశారు. బుధవారం భువనగిరిలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సంక్షేమ హాస్టళ్లల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ జగన్, హిందురాణి, ఉదయ్ , నేహాల్, నరేందర్ పాల్గొన్నారు

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా బాబురావు

**భువనగిరిటౌన్ :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గొట్టిపాముల బాబురావును నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ బుధవారం నియామకపత్రాన్ని అందజేశారు. బీసీ కుల సంఘాలను ఐక్యం చేస్తూ బీసీల హక్కుల సాధనకు పని చేయాలని సూచించారు.

### నిత్యావసర సరుకుల పంపిణీ

**చౌటుప్పల్ :** పట్టణంలోని కండర క్షీణిత వ్యాధిగ్రస్తులకు సీనియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన కర్నాటి స్వప్న–అనిల్ దంపతులు సహకారంతో బుధవారం నిత్యావసర సరుకులు, బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీరాబాయి, సొసైటీ అధ్యక్షుడు కత్తుల బాలకృష్ణ, కో–ఆర్డినేటర్ మహేష్ పాల్గొన్నారు.

### హామీలు అమలు చేయాలి

**భువనగిరిటౌన్ :** మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి డిమాండ్ చేశారు. బుధవారం ఐద్వా భువనగిరి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షురాలు రాసాల నిర్మల, కొండ హైమావతి, బాలమణి పాల్గొన్నారు.

### ఊర చెరువు పరిశీలన

**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలోని ఊర చెరువును బుధవారం బీజేపీ నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రమనగోని శంకర్, ముత్యాల భూపాల్‌రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పన, నాయకులు కడారి అయిలయ్య, మారగోని గణేష్, పాశం భరత్, ఎర్రగోని సత్యనారాయణ, గుండెపల్లి వెంకట్‌రెడ్డి, పబ్బు నాగరాజు, మనోజ్, జగన్ పాల్గొన్నారు.

### సీపీఆర్‌పై అవగాహన

**రాజాపేట :** సీపీఆర్ అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ మోజెట్ రాజ్ అన్నారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సీపీఆర్ పద్ధతిపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుండెపోటుకు గురైన వారికి సీపీఆర్ చేసి ఊపిరి అందించి ప్రాణాలు కాపాడొచ్చన్నారు.

**మోటకొండూర్:** సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడొచ్చని డాక్టర్ హేమంత్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీపీఆర్‌పై ఆరోగ్య వైద్య సిబ్బందికి, ఆశాలకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఇందిర, ఎంపీఓ చంద్రశేఖర్, మల్లేషం, డాక్టర్ హారిక, పార్వతమ్మ, అంజూమ్, కవిత, సురేష్, సందీప్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.